నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

శనివారం 14 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 14, 2023 | PEDDAPALLI | పేజీలు : 12
PAGES




## పూల పండుగకు వేళాయె..

- తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబురాలు
- నేడు ఎంగిలిపూలతో మొదలు
- ఆడిపాడనున్న ఆడబిడ్డలు
- పూదోటలుగా మారనున్న వాకిళ్లు

..వివరాలు 2లో

కొత్తపల్లి: చింతకుంటలో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో నినదిస్తున్న నాయకులు, కార్యకర్తలు



# బీఆర్ఎస్ జోష్

..మధ్యపేజీలో

- అందరికంటే ముందే ప్రచారం
- దూసుకుపోతున్న అభ్యర్థులు • అన్ని నియోజకవర్గాల్లో ముమ్మరం
- యువత చేరికలతో మరింత ఉత్సాహం
- ఇంకా ఖరారుకాని ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు



వెల్గటూర్: బీఆర్ఎస్‌లో చేరిన నాయకుడికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

## దళితులను ఉద్ధరించడానికే అయ్యా పుట్టిండు

- అన్ని వర్గాల సంక్షేమమే ఆయన ధ్యేయం
- సీఎం కేసీఆర్‌పై మంత్రి కొప్పుల ఆసక్తికర వ్యాఖ్యలు
- బీఆర్ఎస్‌లో 300 మంది చేరిక

.. 8లో

బీఆర్ఎస్ దూసుకెళ్తున్నది. అందరికంటే ముందే ప్రచారం ప్రారంభించి హోరెత్తిస్తున్నది. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకముందే అధినేత కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించగా, అప్పటి నుంచే గులాబీ అభ్యర్థులు రంగంలోకి దిగారు. నిత్యం జనంతో మమేకమవుతూ, ఓట్లు అభ్యర్థిస్తున్నారు. తమను ఆశీర్వదిస్తే రాబోయే ఐదేళ్లలో నియోజకవర్గాలను మరింత అద్భుతంగా తీర్చిదిద్దుతామంటూ మద్దతు కూడగడుతున్నారు. కానీ, ప్రతిపక్ష పార్టీలు మాత్రం ఇంకా అభ్యర్థుల వేటలోనే ఉన్నాయి. ఎంపికపైనే కుమ్ములాటలు జరుగుతున్నట్టు తెలుస్తుండగా, టికెట్ దక్కని పక్షంలో ఎవరు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో తెలియని గందరగోళ పరిస్థితులు కనిపిస్తున్నాయి.

- కరీంనగర్, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ)



కరీంనగర్ రూరల్: గోపాల్‌పూర్ బీఆర్‌గార్డెన్‌లో చేరికల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

### యాభైరోజులు పనిచేయండి..

## ఐదేండ్లు సేవ చేస్తాం

- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌తో మాట్లాడి పరిశ్రమను తీసుకువస్తా
- మూడు వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తా
- రాబోయే రోజుల్లో టూరిజం కేంద్రంగా మానేరు రివర్‌ఫ్రంట్, ఎలగందుల ఖిల్లా
- ఎన్నికలు వచ్చినప్పుడు కనిపించే నాయకులను నమ్మకండి
- సీఎం కేసీఆరే తెలంగాణకు రక్ష
- యువత భవిష్యత్తుకు నాదే భరోసా
- నాకు ఓటేస్తే మీ కుటుంబ సభ్యుడికి వేసినట్లే
- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్
- చింతకుంటలో యువకులతో ఆత్మీయ సమ్మేళనం
- మంత్రి గంగులను మళ్లీ గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ
- చింతకుంట, గోపాల్‌పూర్, మీసేవ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరిక

.. 2లో

## సారు సల్లంగుండాలె.. మళ్లా కారే గెలువాలె

'నెలనెలా నాలుగు వేల పింఛన్ ఇత్తున్న సీఎం సారు సల్లంగుండాలె. మళ్లా కారే గెలువాలి.' అంటూ ఓ వృద్ధ దివ్యాంగుడు మనసులో మాట చెప్పాడు. పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి రాగినేడులో ఎన్నికల ప్రచారం చేస్తుండగా, దివ్యాంగుడు మల్లయ్య ఆయనను చూసి భావోద్వేగానికి లోనయ్యాడు. 'సారూ మీ బాంచెన్. దేవునోలే వచ్చిన్రు.' అంటూ వెంట తెచ్చుకున్న పూలమాలతో దాసరిని సత్కరించి, తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. నాకు నాలుగువేలు, మా ముసల్దానికి రెండు వేలు మొత్తం సర్కారు రూ. ఆరువేల పింఛన్ ఇస్తున్నదంటూ సంబురపడ్డాడు. ఏ రందీలేకుండా బతుకు వెళ్లదీస్తున్నామని చెప్పాడు. దీంతో 'అబ్బా ఏం పెద్ద మనిషివయ్యా నీవు. తిన్నరేవు తలుస్తున్నవు' అంటూ ఎమ్మెల్యే అభినందించారు.

- పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 13



### కంటి ముందు అభ్యర్థి.. ఇంటి ముందు అభివృద్ధి

.. 8లో

## ₹49 లక్షలు పట్టివేత

- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదు స్వాధీనం

.. IVలో